జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
బుధవారం | 18 | మార్చి | 2026 ◆ పేజీలు : 11



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సహజ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సత్య శారద



**నర్సంపేట మార్చి 17( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సంపేట మండలం రాజుపేట గ్రామంలోని రైతు వేదికలో సహజ వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్)పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై రైతులను ద్దేశించి మాట్లాడుతూ

మిగతా 2 లో...

2 లో..



# వెలుగు చూస్తున్న ప్రభుత్వ...
# భూ కబ్జాల బాగోతం

- గిరిజనేతరుల చేతుల్లో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు.
- భూ కబ్జా దారుల తెర వెనుక ఉన్నది ఎవరూ?

ఏటూర్ నాగారం మండలంలో ప్రభుత్వ భూములపై భారీ స్థాయిలో అక్రమ కబ్జాలు ఆలస్యం ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి.. చెరువు శిఖం భూములు, అసైన్‌మెంట్ భూములు, ఇనాం భూములు గిరిజనేతరుల ఆధీనంలోకి వెళ్లినట్లు సర్వే నంబర్లతో సహా స్పష్టమైన వివరాలు బయటపడటం కలకలం రేపుతోంది.

● ఏటూర్ నాగారం, ప్రజాజ్యోతి



## గ్యాస్ సిలిండర్ ల సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

### నిరంతర పర్యవేక్షణ ముఖ్యం : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి ) :** గ్యాస్ సిలిండర్ ల సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, నిరంతర పర్యవేక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరా, నిల్వలపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లాస్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ అమలు, ప్రస్తుత గ్యాస్ సరఫరా, నిల్వల పరిస్థితిపై క్షుణ్ణంగా ఆయా శాఖల సంబంధిత అధికారుల ద్వారా ఆరా తీశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో డిమాండ్ కు

మిగతా 2 లో...

## యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 17 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అనుచిత చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిషేధానికి సంబంధించి అమల్లో ఉన్న చట్టాల ప్రకారం,




మిగతా 2 లో...

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ
- దామెర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హను మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ముఖ్యఅతిథిగా




మిగతా 2 లో...

## యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం



(మొదటి పేజీ తరువాయి... )

ర్యాగింగ్ ఒక శిక్షార్హ నేరమని, దీనికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.మెడికల్ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొంటూ, పరస్పర గౌరవం, సహకారం మరియు స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. అవసరమైతే యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ నంబర్ 1800–180–5522 లేదా డయల్ 100 వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ కే. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కే. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీధర్ రావు, పోలీస్ అధికారులు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సహజ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం



(మొదటి పేజీ తరువాయి... )

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు అవగాహన, శిక్షణ చాలా అవసరమని పేర్కొన్నారు.సహజ వ్యవసాయం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు భూమి సారాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. ఎక్కువగా పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల ఆరోగ్య సమస్యలకు వస్తున్నాయని, వాటి నివారణకు పురుగు మందులు లేని నాణ్యమైన ఆహారం అవసరమని తెలియజేశారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పెంచవచ్చని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు సహజ వ్యవసాయం కోసం అవసరమైన నేచురల్ ఫార్మింగ్ కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు, నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి కృష్ణ, నర్సంపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి... )



హాజరై ప్రారంభించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో స్త్రీలు, జనరల్ మెడిసిన్, ఎముకలు కీళ్లు, కంటి, దంత, పిల్లల వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు ఉచిత సేవలు అందిస్తుండగా ఓపి విభాగం తదితర సేవలను కలెక్టర్ పరిశీలించారు. 375 మంది కీ వైద్య పరీక్షలు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి నమోదు, ఫార్మసీ లను కలెక్టర్ సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యులు సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్యులతో వైద్య శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, స్థానిక సర్పంచ్ కల్పన, వైద్యాధికారులు డాక్టర్ మహేంద్ర, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ ఎస్ కే జాస్మిన్ మెహర, డాక్టర్ ప్రమోద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు చూస్తున్న ప్రభుత్వ... భూ కబ్జాల బాగోతం

- గిరిజనేతరుల చేతుల్లో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు.
- భూ కబ్జా దారుల తెర వెనుక ఉన్నది ఎవరూ?

**ఏటూర్ నాగారం మండలంలో ప్రభుత్వ భూములపై భారీ స్థాయిలో అక్రమ కబ్జాలు ఆలస్యం ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి.. చెరువు శిఖం భూములు, అసైన్‌మెంట్ భూములు, ఇనాం భూములు గిరిజనేతరుల ఆధీనంలోకి వెళ్లినట్లు సర్వే నంబర్లతో సహా స్పష్టమైన వివరాలు బయటపడటం కలకలం రేపుతోంది.**

ఏటూర్ నాగారం, ప్రజాజ్యోతి

ఏటూర్ నాగారం ఏజెన్సీ ప్రాంతంలో వివిధ సర్వే నంబర్లలో విస్తరించిన ప్రభుత్వ భూములు క్రమంగా ఆక్రమణకు గురయ్యాయి. సర్వే నంబర్ 55లో 5 ఎకరాలు 9 గుంటలు, సర్వే నంబర్ 66లో 8 ఎకరాలు, సర్వే నంబర్ 203లో 37 గుంటలు, సర్వే నంబర్ 209లో 125 ఎకరాలు 26 గుంటలు, సర్వే నంబర్ 210లో 23 ఎకరాలు 35 గుంటలు, సర్వే నంబర్ 211లో 3 ఎకరాలు 8 గుంటలు, సర్వే నంబర్ 213లో 8 ఎకరాలు 38 గుంటలు, సర్వే నంబర్ 222లో 1 ఎకరం 5 గుంటలు, సర్వే నంబర్ 247లో 78 ఎకరాలు 28 గుంటల ప్రభుత్వ భూములు ఉన్నట్లు రికార్డులు సూచిస్తున్నాయి. అదేవిధంగా రొయ్యూరు. ఏటూరు నాగారం. ఆకుల వారి ఘనపురం. ప్రాంతాలలోని మటుకుంట, మన్నెం కుంట. గణేష్ కుంట, రాళ్ల కుంట, ఎర్రకుంట, మామిడి కుంట, మేడారం తదితర ప్రాంతాల్లోని చెరువు శిఖం భూములు కూడా అక్రమ కబ్జాలకు గురై కనుమరుగవుతున్నాయి. ప్రభుత్వానికి చెందిన ఈ భూములు రికార్డుల్లో ఉన్నప్పటికీ, వాస్తవంలో గిరిజనేతరుల ఆధీనంలోకి వెళ్లినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా పట్టాలు పొందిన భూకబ్జాదారులు ఈ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తూ, కొన్నిచోట్ల సీసీ రోడ్లు, నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది అధికారుల నిర్లక్ష్యమా? లేక సహకారమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమగ్ర సర్వే నిర్వహించి అక్రమంగా జారీ చేసిన పట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చెరువుల శిఖం భూములకు కంచెలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో కబ్జాలను అరికట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భూములను రక్షించకపోతే మరింత భూసంపద కోల్పోయే ప్రమాదం ఉందని



స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ అసైన్ భూములు. ఇనాం భూములు రెవెన్యూ అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని గిరిజనేతరులకు పట్టాలు చేశారని అట్టి భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొని నిరుపేద దళిత గిరిజన కుటుంబాలకు పంపిణీ చేయాలని ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రభుత్వ చెరువు శిఖం. అసైన్మెంట్ భూములు. ఇనాం భూముల భూకబ్జాల బాగోతం ప్రజా జ్యోతి దిన పత్రికలో కథనం ప్రచురించడంతో ఆయా గ్రామాలలో ప్రజలు దళిత. గిరిజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అవినీతి అక్రమాలను భూకబ్జా బాగోతాలను బట్టబయలు చేస్తూ వెలుగులోకి తీసుకొస్తూ ప్రతి అక్షం ప్రజల కోసమే ప్రజా జ్యోతి దినపత్రిక నిలబడుతుందని ఏజెన్సీ గ్రామీణ ప్రాంత ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మరో సంచికలో భూ కబ్జాదారులు పై ప్రజల కోసం ప్రజల పక్షాన ప్రజా జ్యోతి నిలబడి భూ కబ్జాదారుల బండారం బట్టబయలు చేస్తూ ముడుపులు తీసుకొని వారికి సహకరిస్తున్న రెవెన్యూ .ఇరిగేషన్ కాసులకు కక్కుర్తి పడిన అధికారుల భూకబ్జాల దారుల బాగోతం రేపటి సంచికలో చూడగలరూ.

## గ్యాస్ సిలిండర్ ల సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి... )

అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో ఉన్నాయని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని, వినియోగదారులతో పాటు వయోవృద్ధులు, దివ్యాంగులు, ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అలాగే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కమిటీ సభ్యులు గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పరిశీలన చేయాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ గా వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ లను రవాణా చేస్తున్న వాహనాలకు జీపీఎస్ ట్రాకర్ ను పక్కాగా అమర్చి, ఆ వాహన స్థానం ఎక్కడ ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు కంటే ఎక్కువ సిలిండర్లు ఉంటే, ఆ సిలిండర్లను సీజ్ చేయాలని.సూచించారు. చెక్ పోస్టులు వద్ద పటిష్ట భద్రత నడుమ వాహనాలను తనిఖీ చేయాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కనీసం 5 రోజులకు సరిపడా నిల్వలు ఉండే విధంగా సరిచూసుకోవాలని ఎల్పీజీ సభ్యులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, హసీనా బేగం, విక్రమ్, డీడబ్ల్యూఓ కోదండరాములు, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్, సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన సాగాలి

- **జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
- **ఆశ్రమ బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**





**దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లాలోని దామెర క్రాస్ రోడ్డులో ఉన్న ఆశ్రమ బాలుర హైస్కూల్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పరిసరాలు, స్టోర్ రూమ్, కిచెన్ షెడ్‌లను పరిశీలించి, నిర్వహణపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠ్యాంశం బోధన జరుగుతుండగా, కలెక్టర్ తరగతిలో పాల్గొని బోధనను పరిశీలించారు. ఆంగ్లంలో బోధించిన పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమైందా అని ప్రశ్నించి, వారి అవగాహనను పరీక్షించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షల సన్నద్ధతపై తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సమగ్రంగా సిద్ధమై, 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలిపారు.పాఠశాలలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళ, పరకాల ఆర్డీవో డా. నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఎంఈఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రేశ్వరాలయంలో ఉగాది, శ్రీరామనవమి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



**హనుమకొండ మార్చి 17 (ప్రజా జ్యోతి)** వరంగల్‌లోని చారిత్రిక రుద్రేశ్వరాలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఉత్తిష్ఠ గణపతి ఆరాధనతో ప్రారంభమైన కార్యక్రమాల్లో రుద్రేశ్వర స్వామికి ఏకాదశి రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం రుద్రేశ్వరీ సమేత రుద్రేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు మాసకల్యాణోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ నెల 19వ తేదీ గురువారం నుంచి ఉగాది ఉత్సవాలు, శ్రీరామనవమి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అధికారులు తెలిపారు.గురువారం ఉదయం 10 గంటలకు విష్ణు ఆలయంలో సీతారామచంద్ర స్వామి లక్ష్మణ సహిత ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠాపన, దేవతాహ్వానం, విష్వక్సేన పూజ, అంకురారోపణ, ఋత్విగ్వరాణం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, భేరిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం నవగ్రహ రుద్ర మహాసుదర్శన హోమం ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు మంగళ వాయిద్య సేవ అనంతరం సంస్కృత పండితుడు సముద్రాల శఠగోపాచార్య చేత పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు. తరువాత తాడూరి రేణుక బృందం ద్వారా కూచిపూడి నృత్య ప్రదర్శనలు,కవి సమ్మేళనం నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు,ప్రసాద వితరణలు నిర్వహించబడతాయి. సుదర్శన హోమం చేయించుకునే భక్తులు రూ.2016 చెల్లించి రసీదు పొందవచ్చని ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి.అనిల్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఉగాది మరియు శ్రీరామనవమి కళ్యాణ బ్రహ్మోత్సవాల ప్రచార కరపత్రాలు,గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, సందీప్ శర్మ, మణికంఠ శర్మ అవధాని, ఆలయ సిబ్బంది మధుకర్, ఉత్సవ దాతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

- **6 గ్యారెంటీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**
- **బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్**



**ఎల్కతుర్తి మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల శాఖ అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయానికి నిరసనగా వెళ్లి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం లేదని ఎన్నికల సమయంలో అనేక ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయం ఎకరాకు 6000ల రూపాయలు బ్యాంక్ అకౌంట్లో వేస్తామని చెప్పి మూడు విడుదల పైసలు ఎగ్గొట్టి రైతులను మోసం చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధాప్య వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు కళ్యాణ లక్ష్మి పేదలకు గృహ నిర్మాణ పథకం రైతులకు రైతు భరోసా భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికే అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకుని ఓట్లు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే వృద్ధాప్య వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్లు కరువులైన లబ్ధిదారులకు అందడం లేదు మండలంలో దరఖాస్తు చేసుకున్న అనేకమంది వృద్ధులు వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు అర్హులైన అభ్యర్థుల అందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆ సమస్యల పరిష్కారం తక్షణమే పరిష్కరించాలని గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు ఈ సమస్యల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని అలాగే ఆదాయం మరియు కుల దృవీకరణ నివాస పత్రాలు జారీలో తీవ్ర జాప్యం జరుగుతుంది అనేక ప్రభుత్వ పథకాలకు ఉపత్రలే ప్రమాణికం కావడంతో నిర్మిత సమయంలో ధ్రువీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలని ఎల్కతుర్తి మండల పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం కృష్ణయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, చేదురాల వెంకటేష్, పల్లెపాటి మధుకర్, బీట్ల లింగయ్య, కోడెం రమేష్, ఠాకూర్ శ్యాం సింగ్, వంగ రమేష్, కొలిపాక శ్రీనివాస్, కనుకుంట్ల రమణాచారి, మాట్ల విద్యాసాగర్, సూది రెడ్డి సాయి కృష్ణ, దాసరి సాయి తేజ, సప్పి రాజు, చిర్ర శ్రీనివాస్, పోలు శివ, నాంపల్లి విష్ణువర్ధన్, నన్న బోయిన సంపత్, హింగే దేవరావు, తక్కల్లపల్లి సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రాయగూడెంలో అక్రమ ఇటుక బట్టీలు

- **వెలుగులోకి వస్తున్న చీకటి నిజాలు**



**ధర్మసాగర్, మార్చి17( ప్రజాజ్యోతి)**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామం... బయటకు సాధారణ గ్రామంలా కనిపించినా, లోపల జరుగుతున్న కొన్ని కార్యకలాపాలు ఆందోళన కలిగిస్తున్నాయి.అక్కడ అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు నడుస్తున్నాయి. ఎవరికి తెలియకుండా, అధికారుల పర్యవేక్షణ లేకుండానే ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.ఇది ఒక్కటే కాదు... బట్టీల నిర్వహణ కోసం విద్యుత్ చౌర్యానికి కూడా పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా విద్యుత్ వినియోగం జరుగుతుందని, దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.ఈ క్రమంలో మరొక ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. ఇటుక తయారీ పనుల్లో చిన్నపిల్లలతో కూడా పని చేయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు బట్టీల వద్ద కష్టపడుతున్న దృశ్యాలు చూడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టీలపై తక్షణమే దర్యాప్తు చేసి, విద్యుత్ చౌర్యం, బాల కార్మికత్వం వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఒక వైపు అధికారులకు మామూళ్లు ముడితేనే పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమాలకు చెక్ పెడతారా లేదా అన్నది వేచి చూడాలి.

# పర్యాటకాభివృద్ధిపై డీటీపీసీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ, మార్చి 17(ప్రజా జ్యోతి)**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి (డీటీపీసీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై లైన్ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి, సందర్శకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.అలాగే పర్యాటక ప్రదేశాల్లో శుభ్రత, భద్రత, రవాణా సౌకర్యాలు, సమాచార బోర్డులు, సందర్శకులకు అవసరమైన సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, జిల్లాకు ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారికే సీసీ రోడ్డు పోయాలి

- మోడల్ కాలనీ వాసులు




**ధర్మసాగర్, మార్చి 17(ప్రజాజ్యోతి)** ధర్మసాగర్ మోడల్ కాలనీ నుండి ప్రధాన రహదారి కలిపే సీసీ రోడ్డును వేయాలని మాదలి కాలనీవాసులు మంగళవారం ఎంపీడీవో అనిల్ కుమార్ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మోడల్ కాలనీ ఇంటర్నల్ గా ఉన్న రోడ్లకు సిసి రోడ్లను గ్రామపంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతి పాలకవర్గం ప్రతిపాదనలు చేసి, కాలనీ వాసులకు తెలియకుండా ఏకంగా సీసీ రోడ్డు వేయడానికి అన్నిరకాలుగా సంసిద్ధం కావడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇది కేవలం 5,6 ఇళ్లకు పరిమితమై ఇంటర్నల్ సిసి రోడ్డును వేయడం ఎంతవరకు సమంజసం అని ఆరోపించారు. సరి అయిన రోడ్డు లేక కాలనీ వాసులకు అనుకోకుండా ఏదైనా ప్రమాదాలు ఎదురైతే కనీసం అంబులెన్స్ 108 రావడానికి కూడా సరియైన రోడ్డు లేక ఇరుకుల ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం పాలకవర్గానికి తెలియదా అంటూ తీవ్రంగా విమర్శించారు. స్కూల్ పిల్లల బస్సు సౌకర్యం ఉన్న వారిని బయట వరకు వచ్చి ఎక్కించే దుస్థితి ఏర్పడుతుందన్నారు.కొందరి స్వలాభం కోసం కాలనీవాసులందరినీ బలి చేయడం సరైన కాదని హితవుపలికారు. ఇప్పటికైనా ప్రధాన రహదారి నుండి కాలనీకి కలిపే రోడ్డును వేయాలని లేనిపక్షంలో ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎండి సిరాజ్, దుర్గరాజు, ఇసంపల్లి రమేష్,కొలిపాక గౌతమ్,కొలిపాక లవన్,బొడ్డు దినాకర్, నక్క డాన్, సాంబరాజు,విజయ,లత, సరోజ, సైదా బేగం, యాదమ్మ, కల తదితరులు పాల్గొన్నారు.

## శిశుగృహ పిల్లలకు సమర్ధవంతంగా సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**హనుమకొండ, మార్చి 17(ప్రజా జ్యోతి)** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న శిశుగృహం (ప్రత్యేక దత్తత విభాగం–ఎస్ ఎస్ ఎ), జిల్లా బాలల సంరక్షణ సేవలు ( డిసి టు యు) కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సందర్శించారు.ఈ సందర్భంగా శిశుగృహంలోని సదుపాయాలు, బాలల సంరక్షణ, పోషణ, ఆరోగ్య పరిస్థితులు, భద్రతా చర్యలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. అక్కడ ఉన్న చిన్నారులతో మమేకమై వారి ఆరోగ్యం, ఆహారం, సంరక్షణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.శిశుగృహంలో పిల్లలకు శుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక దత్తత ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించబడేలా చూడాలని ఆదేశించారు.అలాగే జిల్లా బాలల సంరక్షణ సేవల ద్వారా అవసరమైన సహాయం ప్రతి బాలుడికి అందేలా కృషి చేయాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ ( సి ఎ ఆర్ ఎ) నిబంధనలకు అనుగుణంగా సిద్దిపేట జిల్లా ఇందిరమ్మ కాలానికి చెందిన అర్హులైన దంపతులు జూపల్లి రాజు లక్ష్మి దంపతులకు మూడు నెలల మగ శిశువును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చట్టబద్ధంగా దత్తతగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం. విశ్వజ, ఇంచార్జి డిసిపీవో ఎస్. ప్రవీణ్ కుమార్, శిశుగృహ ఇంచార్జి మేనేజర్ మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో రాయితీలను అందజేయాలి

- ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- దామెర మండలం పులుకుర్తిలో డ్రిప్ప విధానంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్,నడికూడ మండలం నర్సక్క పల్లిలో మిర్చి పంటలను పరిశీలించిన కలెక్టర్





**దామెర, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు సకాలంలో రాయితీలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం ప్రభుత్వ రాయితీతో డ్రిప్పు విధానంలో హనుమకొండ జిల్లా దామెర మండలం పులకుర్తి లో ఆయిల్ పామ్ పంట, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రైతులకు ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన డ్రిప్పు పరికరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పంటలకు సంబంధించిన వివరాలను రైతులు, ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యాన పంటలకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్, మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటల రైతులు రాయితీని సద్వినియోగం చేసుకొని మంచి లాభాలు వచ్చే విధంగా పంట ఉత్పత్తి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## హనుమకొండలో జిల్లాస్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ సదస్సు

- ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ ఎన్. రవి






**హనుమకొండ, మార్చి 17(ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లాలోని 16 పీఎం శ్రీ పాఠశాలల నుండి ఎంపికైన 48 మంది విద్యార్థులతో జిల్లాస్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ సదస్సు మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించారు.ఈ సదస్సులో ఐక్యరాజ్యసమితి విభాగమైన యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంటల్ అసెంబ్లీ కమిటీకి సంబంధించి రెగ్యులర్ ఎన్విరాన్మెంటల్ ఇంపాక్స్ ఆఫ్ కెమికల్స్ అండ్ హజార్డోస్ వేస్ట్ అనే అంశంపై చర్చించారు. వివిధ దేశాలు పర్యావరణ పరిరక్షణ కోసం అనుసరిస్తున్న విధానాలపై విద్యార్థులు చర్చించి తమ అభిప్రాయాలను వెల్లడించారు. పర్యావరణాన్ని కలుషితం చేసే చర్యలను ఏ దేశం కూడా అనుసరించకూడదని, రసాయనిక వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సదస్సులో తీర్మానించారు.సదస్సు ప్రారంభోత్సవం, చర్చా కార్యక్రమం మరియు ముగింపు సమావేశం నిర్వహించగా, ముగింపు సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ యునైటెడ్ నేషన్స్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో అంతర్జాతీయ అంశాలపై అవగాహన పెరుగుతుందని, దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రాముఖ్యత తెలిసివస్తుందని అన్నారు. ఇలాంటి సదస్సులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజెంటేషన్ నైపుణ్యాలను పెంపొందించడంలో ఎంతో దోహద పడతాయని తెలిపారు. పర్యావరణాన్ని నష్టపరిచే చర్యల వల్ల మానవ మనుగడకు ఎదురయ్యే ప్రమాదాలను విద్యార్థులు అవగాహన చేసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.జిల్లా విద్యాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సామాజిక సమస్యలను సరిగ్గా అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే దృక్పథంతో ఎదుగుతున్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన హనుమకొండ జిల్లా సోషల్ ఫోరంను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. మన్మోహన్, జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు అలిగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, చైర్‌పర్సన్ డి. నవీన్ కుమార్, న్యాయనిర్ణేతలు ఎ. అశోక్ కుమార్, ఎన్. రాధాకృష్ణ చారి, సోషల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నరసయ్య, గైడ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి సదస్సు అనంతరం రాష్ట్రస్థాయి యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌కు హనుమకొండ జిల్లా నుండి 11 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.రాష్ట్ర సదస్సుకు ఎంపికైన విద్యార్థులు:కె. సాయి చరణ్ (మహాత్మ జ్యోతిబాపూలే, శాయంపేట్), జె. నవీన్, ఎం. వర్షిత్ (మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్, కమలాపూర్), సిహెచ్. అక్షిత (మోడల్ స్కూల్, ఎల్కతుర్తి), కె. అక్షయ (తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, వంగర), ఎం. తేజస్వి (సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, పరకాల), వి. హారిక (జడ్‌పిహెచ్‌ఎస్ గర్ల్స్, ధర్మసాగర్), ఎ. శ్రీజ (జడ్‌పిహెచ్‌ఎస్ గర్ల్స్, హసన్‌పర్తి), బి. సంజన (జడ్‌పిహెచ్‌ఎస్,మడికొండ), బి. హెప్సీబా, బి. శ్రీహర్ష (సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, చిట్యాల – శాయంపేట్).

## రైతులకు రాయితీలను అందజేయాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**పరకాల, మార్చి 17, (ప్రజా జ్యోతి):** ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు సకాలంలో రాయితీలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం ప్రభుత్వ రాయితీతో డ్రిప్పు విధానంలో హనుమకొండ జిల్లా దామెర మండలం పులకుర్తి లో ఆయిల్ పంప్ పంట, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రైతులకు ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన డ్రిప్పు పరికరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పంటలకు సంబంధించిన వివరాలను రైతులు, ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్, మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటల రైతులు రాయితీని సద్వినియోగం చేసుకొని మంచి లాభాలు వచ్చే విధంగా పంట ఉత్పత్తి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 17, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని నడికూడ మండలంలోని కంఠత్మకూర్ గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ విద్యార్థులు, శాస్త్రవేత్తలు మరియు రైతుల మధ్య వారధిగా నిలిచి నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని రైతులకు చేరవేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో జరుగుతున్న ఆధునిక మార్పులకు రైతులను సన్నద్ధం చేయాలని, వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. రైతులకు ఆధునిక పద్ధతులను అర్థమయ్యే విధంగా వివరించడంతో పాటు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న, మిరప పంటల కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో,






మార్కెటింగ్ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు నేల ఆరోగ్యాన్ని కాపాడడం ముఖ్యమని పేర్కొన్నారు. ఎరువుల వినియోగంలో మితి పాటించాలని, సేంద్రీయ వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. కూలీల కొరతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ యాంత్రికరణను అవలంబించాలని తెలిపారు. అలాగే వరి పంటలో అగ్గి తెగులు, గింజ మచ్చ తెగులు నివారణ, మొక్కజొన్నలో ఎండు తెగులు తట్టుకునే రకాల ఎంపిక, మిరప పంటలో కోత అనంతర నిర్వహణపై వివరించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు.జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ మాట్లాడుతూ, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి అనసూయ ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలు, ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలను వివరించారు.వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి. రవీంద్ర నాయక్ విద్యార్థులు నిర్వహించిన సదస్సును, ప్రదర్శించిన నమూనాలను అభినందించారు. గ్రామ సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ కుమారస్వామి కార్యక్రమ నిర్వహణకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు తమ అనుభవాలను పంచుకోగా, రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ శాస్త్రవేత్తలు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు



**పరకాల, మార్చి 17, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ 12వ వార్డు ఆకుల వాడలో గత డిసెంబర్ 15వ తేదీన సిరి స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు మంగళవారం రోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన పరకాల పట్టణ 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ తులసి, గట్టు అశోక్ ,గట్టు అరుణ ,లావణ్య, దీపిక, కవిత, విజయ్ కుమారి ,రజిత, లావణ్య, రమ్య, శిరీష మహిళలు పాల్గొనడం జరిగింది.

## హామీలు వెంటనే అమలు చేయాలి

- బీజేపీ నేతల డిమాండ్



**పరకాల, మార్చి 17, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.బీజేపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు గాజుల నిరంజన్, కసగాని రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, గృహ నిర్మాణ పథకం, రైతు భరోసా వంటి హామీలు అమలు కాలేదని ఆరోపించారు.రైతులకు రైతు భరోసా సమయానికి అందక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అర్హులైన వారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, గృహ నిర్మాణ పథకాన్ని వేగవంతం చేయాలని కోరారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే తీర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజ్ పురోహిత్ జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల కౌన్సిలర్స్ కుక్కల విజయ్ కుమార్, పూర్ణాచారి, ఆకుల లావణ్య శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, మార్త రాజభద్రయ్య, మార్త బిక్షపతి ,భాస్కరాచారి ,దంచనాల సత్యనారాయణ, దంచనాల కిరణ్, కానుగుల గోపీనాథ్, మెంతుల సురేష్, రేవంత్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ఢీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలి

- జిఎస్పి జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్



**వెంకటాపురం,మార్చి 17 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక ఢీ సెల్టింగ్ వ్యవస్థ రద్దు చేయాలనీ గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు.మంగళవారం ఎదురు గుట్టల సమీపంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య నాయకుల సమావేశం చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల,వెంకటాపురం మండలాల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన సుబ్బంపేట,యకన్నగూడెం,ఎదిర,సూరవీడు,కొండాపురం,ఆలుబాక,రామచంద్రపురం తదితర ఆదివాసీ గ్రామాలకు,ఢీ సెల్టింగ్ విధానాన్ని తీసుకు రావడం వల్ల ఆదివాసీ ప్రజలకు తీరని అన్యాయం చెయ్యడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక ఢీ సెల్టింగ్ విధానం వల్ల,తీరా ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయ ఉత్పత్తులు దెబ్బ దెబ్బతింటాయని అన్నారు.ఇసుక కొత్త పాలసి విధానం వల్ల ఆదివాసులకు ఎలాంటి ఉపాధి ఉండదని,5వ షెడ్యూల్డు ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం విధి విధానాలు ఉండాలని అన్నారు.ఇసుక ఢీ సెల్టింగ్ కొత్త పాలసీ రద్దు చేసి,ఇసుక పాత విధానాలను కొనగించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివాసీ ప్రజలను ఏకం చేసి కొమరం భీమ్ ను ఆదర్శంగా తీసుకొని మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుగ్గ అరుణ్,పూనెం రవి కిరణ్,కోరం బన్నీ,బుగ్గ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 'ఆత్మ' ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం..!

- సంగెం రైతు వేదికలో రైతులకు సాగు మెళకువలు నైపుణ్యాభివృద్ధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయాధికారి బి.జగదీశ్వర్



**సంగెం,మార్చి17(ప్రజాజ్యోతి):** తక్కువ పెట్టుబడితో పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చు అని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఉపేందర్ మహేష్ రైతులకు సూచించారు.సోమవారం రోజున సంగెం రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు

**పత్తి సాగులో ఆధునికత:** వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఉపేందర్ మహేష్ మాట్లాడుతూ..తక్కువ పెట్టుబడితో పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించే సాంకేతిక పద్ధతులను వివరించారు.ముఖ్యంగా ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బీటీ విత్తనాలు వాటి పనితీరు గూర్చి వివరించారు.వీటి విత్తనాలు శనగ పచ్చ పురుగుకు మాత్రమే నిరోధకతను కలిగి ఉంటాయని మిగతా రసం పీల్చే పురుగులకు గులాబీ రంగు పురుగుకు ఏమాత్రం నిరోధకతను కలిగి ఉండదని వివరించారు.అదేవిధంగా గులాబీ రంగు పురుగు ఉధృతిని తప్పించుకోవాలంటే రైతులు డిసెంబర్ చివరి వారంలోగా పత్తి పంటను తీసేసే విధంగా తక్కువ కాలపరిమితి ఉన్న విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.అంతేకాకుండా పత్తి పంటలు యాజమాన్య పద్ధతులపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు

**రైతు సంఘాల ఏర్పాటు:** రైతు శిక్షణ కేంద్రం వరంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ కె.నగేష్ రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు,మద్దతు సేవల గురించి వివరించారు.ముఖ్యంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఏర్పాటు వల్ల రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు,రాయితీలపై దిశానిర్దేశం చేశారు

**అధికారుల సూచనలు:** మండల వ్యవసాయ అధికారి బి.జగదీశ్వర్ మాట్లాడుతూ..రైతులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుని,సాంకేతికతను వాడి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సాగర్,కార్తీక్ రైతు సోదరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

- చైర్మన్ సునీల్ అధికారులకు సూచనలు



**పరకాల, మార్చి 17, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని 22వ వార్డులో చేపడుతున్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మంగళవారం పర్యవేక్షించారు. శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా మంజూరైన నిధులతో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం, కూరగాయల మార్కెట్ రోడ్ పరిధిలో ఈ పనులు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించిన చైర్మన్, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ అల్లె దశరథం, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సందీప్ రెడ్డి, సూపర్వైజర్ శివతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు, పెట్రోల్ బంకులు ఇప్పిస్తామని అమాయకుల నుండి లక్షలాది రూపాయలు వసూలు

- ముఠాను చాకచక్యంగా పట్టుకున్న జనగామ పోలీసులు



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 ( ప్రజాజ్యోతి ) :** ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని, పెట్రోల్ బంకులు మంజూరు చేయిస్తామని నమ్మించి అమాయక ప్రజల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ముఠాను జనగామ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ప్రధాన నిందితుడితో సహా నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జనగామ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వివరాలు వెల్లడించారు. జనగామకు చెందిన బెలిగిని శివకుమార్ వృత్తిరీత్యా పురోహితుడు. తన వద్దకు వచ్చే భక్తులతో మాటలు కలిపి, తనకు ఉన్నత స్థాయి రాజకీయ నాయకులు, ఐపీఎస్ అధికారులతో (ముఖ్యంగా సజ్జనార్ వంటి వారితో) సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నమ్మించేవాడు. మంత్రులు, ప్రజాప్రతినిధులు తనకు తెలుసని, వారి ద్వారా జెట్ స్పీడ్ తో ఉద్యోగాలు, పెట్రోల్ బంకులు ఇప్పిస్తానని ఆశ చూపేవాడు. ఈ క్రమంలో శివకుమార్, తన అనుచరులైన కరీంనగర్ జిల్లాకు చెందిన ఇల్లందుల శ్రీనివాస్, ఆకవరం సాయి చరణ్, భూపాలపల్లికి చెందిన దరావత్ రాజేష్‌లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డాడు. వీరి మాయమాటలు నమ్మిన పలువురు బాధితుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. ఆ డబ్బుతో ఈ నిందితులు విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన జనగామ పోలీసులు నిందితులపై నిఘా ఉంచారు. మంగళవారం మధ్యాహ్నం హన్మకొండ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో నిందితులు ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్ ఎం.భరత్ తమ సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిఐ పీ.సత్యనారాయణ రెడ్డి ఎస్ఐ భరత్, పోలీస్ బృందాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. "ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దు. ఇలాంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి" అని కోరారు.

## వాల్వో డ్రైవర్స్ యూనియన్ ఐడి కార్డులు పంపిని చేసిన

- యూనియన్ ప్రెసిడెంట్ మాచర్ల కనకయ్య



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 17** గణపురం మండలం పరశురాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ కంపెనీ లో పనిచేసే ప్రయివేట్ కార్మికులు వాల్వో డ్రైవర్స్ అందరు కలిసి యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు కావున ప్రైవేట్ కార్మికుల అందరికి యూనియన్ గుర్తింపు కార్డ్స్ ఉండాలని యూనియన్ అధ్యక్షులు మాచర్ల కనకయ్య వాల్వో డ్రైవర్స్ అందరికి ఐడి కార్డులు పంపిని చేశారు ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు వాల్వో డ్రైవర్స్ అందరు పాల్గొన్నారు.

## ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే







**గణపురం ప్రజాజ్యోతి మర్చి 17** గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా, ప్రీ-ప్రైమరీ పూర్తి చేసిన చిన్నారులకు పాఠశాల సర్టిఫికెట్లు అందజేసింది. చిన్నారులు గ్రాడ్యుయేషన్ క్యాప్‌లు ధరించి, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఓపెన్ హౌస్‌లో, తల్లిదండ్రులు పాఠశాల బోధనా విధానాలు, వాతావరణం, పిల్లల అభివృద్ధి సమగ్రంగా తెలుసుకున్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణగౌడ్ మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ డే విద్యార్థుల జీవితంలో కొత్త ఆరంభమని, తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంచి, గిజుబోయి పద్ధతిలో ప్రత్యేక శ్రద్ధతో బోధన అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం విద్యార్థుల అభివృద్ధికి, తల్లిదండ్రుల నమ్మకానికి, పాఠశాల ప్రగతికి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల భవిష్యత్ మరింత వెలుగొందుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పబ్బ శివశంకర్ గౌడ్, డైరెక్టర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, లతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ




**గణపురం ప్రజాజ్యోతి మర్చి 17** గణపురం మండల కేంద్రంలోని వినాయక కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంగడి బజార్ లోని సోమ దామోదర్ సతీమణి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి వినాయక కమిటీ అండగా నిలిచి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమ దామోదర్ కుటుంబ సభ్యులు వినాయక కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దకర్మ 11వ రోజు కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నేత సూర్య

- కుటుంబానికి పరామర్శ



**ఏటూర్ నాగారం మార్చి 17 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండలంలో ఎస్కె ముజామిల్ తల్లి ఎస్కే గౌసియా బేగం ఇటీవల మరణించిన నేపథ్యంలో, మంగళవారం సాయంత్రం వారి స్వగృహంలో పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తనయుడు సూర్య హాజరై, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ, గౌసియా బేగం మరణం బాధాకరమని పేర్కొంటూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వసంత శ్రీనివాస్.చిటమట రఘు. అఫ్సర్.పర్వతాల లాలయ్య.గంపల శివకుమార్. రోహిర్ సర్పంచ్ కావిరి అర్జున్. కర్ల అరుణ. గిక్రూరూ భాగ్య. రాధిక. హనుమంతు. యాకూబ్ పాషా. ఉమ్మగానీ రమేష్. సర్వ సాయి. శ్రీను కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు.

## రైతుభరోసా దరఖాస్తులకు ఆహ్వానం

- మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్




**ఖానాపురం/మార్చి 17 (ప్రజాజ్యోతి)** రైతు భరోసా 2025-26 యాసంగి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ రైతులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ పొందినవారు, 28-02-2026 వరకు డిజిటల్ సంతకం అయిన రైతులు, ఇంతకుముందు పాస్ బుక్ వచ్చినా దరఖాస్తు చేసుకోని రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే బ్యాంకు ఖాతా మార్చాల్సిన రైతులు తమ భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, రైతుభరోసా అప్లికేషన్ ఫామ్ లతో తమ ప్రాంత వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని ఏవో సూచించారు.

## ఎస్ ఎన్ పి సి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

- హక్కులు కాపాడాలంటూ సెక్యూరిటీ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేత.



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 17.** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ పిలుపుమేరకు సింగరేణి వ్యాప్తంగా మంగళవారం రోజు నిర్వహించిన ధర్నా మరియు నిరసన కార్యక్రమాలలో భాగంగా భూపాలపల్లిలోని ఎస్ ఎన్ పి సి కార్యాలయం నందు ఎస్ ఎన్ బి సి సిబ్బంది మరియు ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం సెక్యూరిటీ ఆఫీసులకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ సెక్రెటరీ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల యొక్క హక్కులను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ మెంబర్ తాత కుమార్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాండూరి బాపు, సెక్యూరిటీ గార్డ్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషకాహార లోపం లేకుండా చేయడమే మనలక్ష్యం

- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం
- బాల్య వివాహం ఓ అనాగరిక చర్య
- బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవు
- ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శ్రీమతి ముత్తమ్మ






**వెంకటాపురం,మార్చి 17 (ప్రజా జ్యోతి):** పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను నిర్మించడంలో అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ముత్తమ్మ అన్నారు. మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక,99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల నూతన సర్పంచ్ లకు,సూపర్వైజర్లకు,అంగన్వాడీ టీచర్లకు పౌష్టికాహార మిషన్ -పోషణ్ 2.0 కార్యక్రమం, బాల్య వివాహం బతుకు ఆగం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న సేవలపై అవగాహనకోసం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని ముత్తమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పోషకాహారంతో ఆరోగ్యకరమైన చిన్నారులు మాత్రమే కాకుండా,ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని అది మన దేశ అభివృద్ధి సూచికగా నిలుస్తుందని అన్నారు.ఆరోగ్య వంతమైన రేపటి సమాజాన్ని తయారుచేసే గురుతర బాధ్యత అంగన్వాడీ టీచర్ల మీద ఉందని అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.గ్రామ స్థాయిలో అంగన్వాడీల పనితీరును మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్వాడీ స్థాయిలో ఏఎల్ఎంఎస్ కమిటీలను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సర్పంచ్ ఛైర్పర్సన్ గా ఉన్న ఈ కమిటీ మిగతా సభ్యుల సహకారంతో గ్రామస్థాయిలో అంగన్వాడీలలో సౌకర్యాల మెరుగు, అంగన్వాడీల పనితీరు,వాళ్లు అందించే సేవలను సమీక్షించడం జరుగుతుందని అన్నారు.గ్రామ స్థాయిలో ఈ కమిటీ ఆధ్వర్యంలో "అమ్మ మాట అంగన్వాడీ బాట"అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,గ్రామ స్థాయిలో లోప పోషణతో బాధపడుతున్న బాలలను గుర్తించి,వారి కుటుంబ సభ్యులకు ఆయా పిల్లలు సాధారణ స్థాయికి వచ్చేలా అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే విషయాలను అవగాహన కల్పించాల్సి ఉంటుందని తెలిపారు.స్త్రీ,శిశుసంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ(సీతక్క) నిర్దేశించినట్లు,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పర్యవేక్షణలో పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను సాధించడం సాధ్యం అవుతుందని అన్నారు.దీనికి గ్రామ స్థాయిలో సర్పంచ్ లు,ఇతర ప్రజా ప్రతినిధులు,అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు.తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ తరపున నిర్వహించబోవు వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగము అధికారి (సిడిపిఓ) జె.ఓంకార్ మాట్లాడుతూ..గౌరవ స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క మన తెలంగాణా రాష్ట్రంలో బాల్య వివాహాలను నిర్మూలించాలని సంకల్పించారని,దీనికోసం బాల్య వివాహం-బతుకు ఆగం అనే పేరు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారని,అందులో భాగంగానే బాల్య వివాహాలపై ఈ బాల్య వివాహం-బ్రతుకు ఆగం అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఒక్క బాల్య వివాహాలే కాకుండా పిల్లలకు సంబంధించి ఎన్నో సమస్యలుంటాయని,ఆ సమస్యలన్నింటికి గ్రామ స్థాయిలోనే చట్టపరమైన పరిష్కారం లభించేలా గ్రామ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ పని చేయాల్సి ఉంటుందని అన్నారు.గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీకి ఛైర్పర్సన్ గా గ్రామ సర్పంచ్ వ్యవహరిస్తారని,కన్వీనర్ గా స్థానిక అంగన్వాడీ టీచర్ ఉంటారని,అలాగే గ్రామంలోని వివిధ ప్రజా ప్రతినిధులు,అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,మత పెద్దలు సభ్యులుగా ఉంటారని వివరించారు.ఈ కమిటీలు గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు జరుగకుండా అడ్డుకుంటాయని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తాయని, బాలలపై ఏ విధమైన వేధింపులు జరుగకుండా గ్రామంలో అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో బాల్యవివాహాల నిరోదంలో ముఖ్య పాత్ర విసిపిసిలదేనని,సర్పంచ్ లు తమ తమ గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడి మన ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.సిహెచ్ఎల్ సిబ్బంది మాట్లాడుతూ..ఆపత్కాలంలో ఉన్న చిన్నారుల సహాయం,రక్షణ కి 1098/112 టోల్ ఫ్రీకి కాల్ చేయాలి అనే విషయాన్ని వివరించారు.అనంతరం సఖి సిబ్బంది సఖి ఆధ్వర్యంలో అందించే 5 రకాల సేవలను గూర్చి వివరించారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది వివిధ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ మహిళా సాధికారత పథకాలను గూర్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లకు,అంగన్వాడీ టీచర్లకు వివరించారు.జిల్లా మహిళా సాధికారా కేంద్రం ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వివిధ బాలల హక్కులు,మహిళా హక్కులు అలాగే చైల్డ్ లైన్,సఖి,ఇతర టోల్ ఫ్రీ నెంబర్లకి సంబంధించిన అవగాహన పోస్టర్లను సీడీపీఓ కె.ముత్తమ్మ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలోని రెండు మండలాలలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు,వివిధ సెక్టార్ల పరిధి లోని సూపర్వైజర్లు చంద్రకళ,సుప్రియ,మనోరమ,అంజమ్మ,శాంతి,డిసిపియు సిబ్బంది ఎల్పిపిఓ డి.సంజీవ,సోషల్ వర్కర్ సుమన్,సిహెచ్ఎల్ సిబ్బంది వి.సుదర్శన్,సఖి( ఓఎస్సి),కేసు వర్కర్ మౌనిక.డిహెచ్ ఈ డబ్ల్యు-స్రవంతి,క్షేత్ర స్థాయి సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యం దిశగా పోలీస్ కళాబృందం అడుగులు



**నెక్కొండ మార్చి 17 (ప్రజా జ్యోతి)** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దీక్షకుంట గ్రామంలో మంగళవారం రాత్రి జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో భారీ సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి 9:30 గంటల వరకు సాగిన ఈ ప్రదర్శనలో భాగంగా డ్రగ్స్, గంజాయి, గుట్కా వంటి వ్యసనాల వల్ల యువత జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో పాటల ద్వారా వివరించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని నాటిక ద్వారా అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నివారణ, రోడ్డు భద్రత, సిసి కెమెరాల ఏర్పాటు, డయల్ 100 సేవల ప్రాముఖ్యతతో పాటు మూఢనమ్మకాలపై మేజిక్ షో ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని సందేశాన్ని అందించిన ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎస్ఐ మహేందర్, గ్రామ సర్పంచ్, హెడ్ కానిస్టేబుళ్లు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్ సింగ్, హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, విక్రంరాజు, చిరంజీవి, సుమారు 300 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఆంజనేయులుకు టీఎస్ జేయూ నేతల పరామర్శ



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 ( ప్రజాజ్యోతి ):**: జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం వడ్డిచర్లకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడి చికిత్స పొందుతున్న సందర్భంగా విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్ మంగళవారం ఆయనను పరామర్శించారు. ఆంజనేయులు స్వగ్రామమైన వడ్డిచర్లకు చేరుకున్న వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట టీఎస్‌జేయూ జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్, కోశాధికారి కొన్నె ఉపేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి కౌశిక్, సహాయ కార్యదర్శి గండి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు ఆఫ్రోజ్ ఉన్నారు.

## గ్రామాల్లో అడిషనల్ కలెక్టర్ పర్యటన



**పర్వతగిరి, మార్చి 17 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలకేంద్రంతో పాటు అన్నారం గ్రామంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) వీవీ గణేష్ సందర్శించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. గ్రామంలో అమలు చేస్తున్న పథకాల పురోగతిని పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాలని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి ఆదేశించారు. చెత్త నిర్వహణ, కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు చీదురు శంకర్, మహేందర్, ఉప సర్పంచ్ లు, ఎంపీడీవో శంకర్, ఎంపీవో శేషు, గ్రామ కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ మీటర్ల పంపిణీ



**చెన్నారావుపేట మార్చి 17 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని శంకరం తండా మరియు బాపు నగర్ గ్రామ పంచాయతీ పరిధిలలో మంగళవారం నాడు నూతన విద్యుత్ మీటర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పీఎం-జేయూజీఏపథకంలో భాగంగా మీటర్ కనెక్షన్ లేని బిపిఎల్ వినియోగదారులకు, ప్రభుత్వ పాఠశాలలకు,అంగన్వాడీ కేంద్రాలకు ఈ కొత్త విద్యుత్ మీటర్ల కనెక్షన్లను మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సీఈ ప్రాజెక్ట్స్ సురేందర్, డిఈ ఆపరేషన్ తిరుపతి, డి ఈ కన్స్ట్రక్షన్ హరి నాయక్, ఏడిఈ లు జానకిరామ్ రెడ్డి,శ్రీధర్, ఇంచార్జ్ ఏఈ సంపత్ లు పాల్గొని మీటర్ల పంపిణీని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎస్ సిబ్బంది రమేష్, స్థానిక పోలీసు సిబ్బంది విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ

- పోషకాహారంపై అవగాహన



**చెన్నారావుపేట మార్చి 17 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన లో భాగంగా చెన్నారావుపేట 1 మరియు 2 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ మధురిమ, సూపర్వైజర్ రాధ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మొదటి 1000 రోజులు శిశువు ఆరోగ్యానికి ఎంతో కీలకమని, ఆ సమయంలో అందించే పోషకాహారం పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని వివరించారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు కొత్త దుస్తులను అందజేశారు.చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వారి ఎదుగుదలను నమోదు చేశారు. కేంద్రంలో వివిధ రకాల ఆకుకూరలు, ధాన్యాలు మరియు పోషకాహార పదార్థాలను ప్రదర్శించి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు,తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 యాసంగి సీజన్‌కు రైతు భరోసా పథకం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 ( ప్రజాజ్యోతి ):** 2025–26 యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పథకం కింద రైతులు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28 ఫిబ్రవరి 2026 నాటికి భూమి రిజిస్ట్రేషన్ పూర్తయి, పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం కలిగి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులన్నారు. ఈ మేరకు అర్హులైన రైతులు తమ పత్రాలను సమర్పించి, వెంటనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, లేదా ఆధార్ లింక్ అయిన డిజిటల్ సంతకం, ఆధార్ కార్డు, సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ వివరాలు పత్రాలు వ్యవసాయ శాఖ అధికారులకు సమర్పించాలని తెలిపారు. రైతులు సమర్పించిన వివరాలను సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో పరిశీలించి, ధృవీకరించిన అనంతరం అర్హులైన రైతులకు రైతు భరోసా నగదు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎటువంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా తమ వివరాలను నేరుగా వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సమర్పించాలని, తప్పులు లేకుండా పూర్తి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రైతులందరికీ సమయానికి లబ్ధి అందేలా జిల్లా పరిపాలన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. రైతులు తమ భూమి వివరాలు, ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు సరైనవిగా నమోదు అయ్యేలా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా బ్యాంక్ అకౌంట్ ఆధార్‌తో లింక్ అయి ఉండటం అత్యవసరమని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే రైతులు తమ సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి, నివృత్తి చేసుకోవాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే బ్యాంక్ ఖాతా లింకేజీ మార్పుల కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. ఇప్పటికే పథకం కింద లబ్ధి పొందుతున్న రైతులు తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి రైతుకు పథకం ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ శాఖ కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.



# ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,మార్చి 17.** రంజన్ పండుగ పురస్కరించుకొని పేద ముస్లిం కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన రంజాన్ తోఫా కిట్లను భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి లోని జవహర్ నగర్ కాలనీ లోని 8,27 వార్డులలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం లో ఇవ్వని విధంగా పండుగలకు పేద ప్రజలు కొత్త బట్టలు వేసుకోవాలని ఉద్దేశంతో బట్టల పంపిణీ కార్యక్రమాని చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా సూపర్ అన్ని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరారు అదే విధంగా భూపాలపల్లి పట్టణ ప్రజలకు ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సోతుకు రమ సమ్మయ్య 27వ వార్డు అధ్యక్షుడు బట్టుపల్లి మురళి 8వ వార్డు యూత్ అధ్యక్షులు చల్లగురుగుల సురేష గౌని ఎల్లగౌడ్ కేతిరి సుభాష్ బొక్క భాస్కర్ కుంట్ల స్వామి బొల్లం అనిల్ జంగిలి ప్రకాష్. శ్రీపతి శివ.చారి రాకేష్ ఆదిత్య మనీష్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలపై అవగాహన కార్యక్రమం




**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 ( ప్రజాజ్యోతి ):** 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా టిజిపిసిబి ప్రధాన కార్యాలయం ఆదేశాల అనుసారం,,సహాయ పర్యావరణ శాస్త్రవేత్త పి. నర్సింహ్మ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి బోర్డ్ కార్యాలయం, సనత్ నగర్ వారి ఆద్వర్యంలో జనగాం జిల్లాలో గల ఏకశిల కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో మంగళవారం ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్లాస్టిక్ వాడకం యొక్క ప్రతికూల ప్రభావాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం దాని ప్రత్యామ్నాయం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రజల పాత్ర, పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, విద్యార్థుల క్రియాశీల పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. మారి రెడ్డి, లెక్చరర్లు శోభ, మురళి మోహన్, రత్నాకర్ రెడ్డి, ఉపేంధర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించిన - జిల్లా హౌసింగ్ పీడీ





**పలిమెల మార్చి 17 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామపంచాయతీ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని మంగళవారం రోజున జిల్లా హౌసింగ్ పీడీ లోకిలాల్ పరిశీలించడం జరిగింది. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ పనులను మరియు పైలెట్ ప్రాజెక్టు విలేజ్ పంకెన గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని జిల్లా హౌసింగ్ పిడి లోకిలాల్ పరిశీలించిన అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని ఏప్రిల్ 20 నుండి 26 వరకు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఇల్లు సిద్ధం చేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాగె వైకుంఠం, హౌసింగ్ డిఇ శ్రీకాంత్, ఏఈ సాయి సందీప్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా.




- సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్
- నల్లబెల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహణ.

**వర్ధన్నపేట మార్చి 17, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం (నల్లబెల్లి): నేడు నల్లబెల్లి గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామసభలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రణాళికల అమలు, అభివృద్ధి పనుల ఎంపిక, సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల గుర్తింపులో గ్రామసభ ప్రధాన పాత్ర పోషిస్తుందని వివరించారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి త్వరితగతిన పరిష్కారాలు చూపించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నో సంవత్సరాలుగా సమస్యగా ఉన్న నల్లబెల్లి చెరువు కట్టపై ముళ్లపొదలను తొలగించి ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఇక గ్రామంలో వీధిదీపాలు, పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో నిరంతర సేవలు అందిస్తూ ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధి కోసం మరిన్ని కీలక ప్రణాళికలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలు వ్యవసాయ రంగంలో ముఖ్య పాత్ర వహించాలి

♦ **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** మహిళా సంఘాలు వ్యవసాయ రంగంలో ముఖ్య పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మార్క్ ఫెడ్ ప్రతినిధులు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న సాగు, కొనుగోళ్లు విస్తృతమైనందున వాటికి సంబంధించిన కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలులో అనుభవం ఉన్నందున వారికి ప్రాధాన్యతనిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దీని కోసం అవసరమైన ఏర్పాట్లు చేసి ఆసక్తి గల సంఘాలను గుర్తించి వెంటనే నివేదిక తయారు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు మాత్రమే కాకుండా ఇతర స్వయం సహాయక సంఘాలకు కూడా ప్రాధాన్యత కల్పించి, ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా జిల్లాకు కేటాయించిన డ్రోన్లను మహిళా సంఘాల ద్వారా ఇస్తే రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇందుకు గాను ఆసక్తి గల మహిళా సంఘాల నుంచి దరఖాస్తులు తీసుకొని, వారి ద్వారా డ్రోన్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ఎరువుల కొరత లేకుండా గ్రామస్థాయిలో రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు సులభంగా, కాలానుగుణంగా అందించడానికి మహిళా సంఘాలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. దీనికి గాను జిల్లాలోని అన్ని క్లస్టర్లలో మహిళా సంఘాలచే ఎరువుల దుకాణాలను ప్రారంభించేందుకు తక్షణమే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, ఏడిఏలు, అడిషనల్ పీడీలు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు.

- **మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ.**
- **ముస్లింల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం. నాయకులు.**





**వర్ధన్నపేట మార్చి 17, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్రియాల గ్రామ శివారు ఉప్పరపెల్లి క్రాస్ రోడ్డులోని కళ్యాణలక్ష్మీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల రెవెన్యూ అధికారులు మరియు వర్ధన్నపేట మున్సిపాలిటీ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలకు ముస్లిం మత పెద్దలు హాజరై ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి మీడియాతో మాట్లాడుతూ, రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అని తెలిపారు. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైందని, ఈ నెలలో ఉపవాస దీక్షలు (రోజా) పాటిస్తూ సహారి తో ప్రారంభించి సాయంత్రం ఇఫ్తార్‌తో ఉపవాసాన్ని విరమిస్తారని వివరించారు. రంజాన్ మాసం ఆత్మీయత, దానధర్మాలు, దైవభక్తికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలు జకాత్ ద్వారా పేదలకు సహాయం చేస్తూ ఖురాన్ పఠణంతో ఆధ్యాత్మికతను పొందుతారని తెలిపారు. నెలవంక దర్శనంతో ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటూ ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటారని పేర్కొన్నారు. అదేవిధంగా మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా నాయకులు, ఎండీ చోటు బాయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నేతవాతి శిభారాణి, బ్లాక్ మహిళ అధ్యక్షురాలు తీగల సునీత గౌడ్, ఉప సర్పంచ్ నాంపేల్లి రవీందర్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎం.డి. అఫ్సర్, ఈగ దామోదర్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి. అక్బర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, తిరువెల్లి వాణి కుమారస్వామి, సమ్మెట సుదీర్, ఎం.డి. అన్వర్, ఎం.డి. రషీద్, ఎలికట్టె చిన్నరాజు, తాటికాయాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు కూడా హాజరయ్యారు.

# అధికారులు పారదర్శకంగా పని చేయాలి విధులు, బాధ్యతలను విస్మరించవద్దు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి):** రెవిన్యూకి సంబందించిన ఏ అంశాలు పెండింగ్ లో పెట్టకూడదని నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పనులు పూర్తి అయితేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తహసీల్దార్ లను ఆదేశించారు. మంగళవారం, భూ భారతి, ఇసుక తరలింపు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, సెన్సస్ తదితర అంశాల మీద కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్డీవోలు, తహసీల్దార్ లతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతికి సంబందించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ ల వారీగా లక్ష్యాలను కలెక్టర్ నిర్దేశించారు. ఇసుక తరలింపు గురించి మాట్లాడుతూ అక్రమ ఇసుక, మొరం, గ్రావెల్ అక్రమ రవాణా కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను, జనాభా లెక్కల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, మొత్తం అన్నీ అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ లు తమ అధికారాలను, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# జిల్లా సమైక్య భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 17 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని పెంబర్తి లో నిర్మాణం అవుతున్న జిల్లా సమైక్య భవనాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఈ సందర్బంగా ఇప్పటి వరకు జరిగిన భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకొని మిగతా పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ వసంత, పిఆర్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు పంపిణీ

- **మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం**




**రాయపర్తి మార్చి 17 ప్రజా జ్యోతి** రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా హైదరాబాదులో, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ప్రాజెక్టులో భాగంగా, ఇదివరకే ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు పంపిణీ మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం వర్చువల్గా, వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా మన. పెరికేడ్ రైతు వేదికలో కాట్రపల్లి ఎన్.ఎం ఏ ఫ్ క్లస్టర్ యూనిట్కు సంబంధించిన లబ్ధిదారులు తిలకించడం జరిగింది. ఆనంతరం మండల వ్యవసాయ అధికారి, రాయపర్తి ఇదివరకే ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్ లో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పద్ధతులకు చెందిన అంశాల సమాచారం మొదలగునవి ఉన్నవి అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వీరభద్రం, ఏ ఈ వో లు రాజేష్ సాయి క్రాంతి కుమార్ మనస్విని రైతులు తదితరులు పాల్గొన్నారు

# కన్నాయిగూడెంలో సహజ వ్యవసాయం పై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ




**కన్నాయిగూడెం, మార్చి 17(ప్రజా జ్యోతి న్యూస్) :** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) భాగంగా కన్నాయిగూడెం రైతు వేదికలో సర్వాయి, భూపతిపురం గ్రామాల రైతులకు మంగళవారం ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ వ్యవసాయం ప్రాధాన్యత, పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. తదనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా సహజ వ్యవసాయం గురించి రైతులకు మార్గదర్శనం చేశారు. రైతులు ఆధునిక పద్ధతులతో పాటు ప్రకృతి అనుకూల వ్యవసాయ విధానాలను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ నేచురల్ ఫార్మింగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కళ్యాణి, సీఆర్పీ కమల, సౌజన్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## 99 రోజుల ప్రజా పాలన

- **పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సంపేటలో పంటల అభివృద్ధిపై జాతీయ సదస్సు**



**నర్సంపేట మార్చి 17 ( ప్రజా జ్యోతి )**నర్సంపేట 99 రోజుల ప్రజా పాలన–పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా (పీఎం ఉష) సహకారంతో "రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ సైన్స్ – ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ క్రాప్ ఇంప్రూవ్‌మెంట్" అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సదస్సును జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ఐఏఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలని సూచించారు. ఉపకులపతి ప్రొ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వృక్షశాస్త్ర పరిశోధనలు వ్యవసాయ అభివృద్ధికి కీలకమని తెలిపారు.సదస్సులో ప్రముఖులు ప్రొ. వర ప్రసాద్, ప్రొ. ఎన్. రామస్వామి, ప్రొ. ఎం.డి. ముస్తఫా, ప్రొ. బత్తిని చంద్రమౌళి, ప్రొ. జి. పోషయ్య తదితరులు పాల్గొని పంటల అభివృద్ధి, బయోటెక్నాలజీ, పరిశోధన అవసరాలపై ప్రసంగించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ మాట్లాడుతూ పరిశోధనలకు కళాశాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.సదస్సు కన్వీనర్ డా. ఎం. రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన–పట్టణ ప్రగతి 99 రోజుల కార్యక్రమంపై తనిఖీ చేసిన కలెక్టర్





**నర్సంపేట మార్చి 17 (ప్రజా జ్యోతి )**నర్సంపేట ప్రజా పాలన–పట్టణ ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సంపేట తహసీల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్ కార్యాలయంలో నిర్వహణలో ఉన్న రికార్డులు, కార్యాలయ పరిసరాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై కలెక్టర్ సమీక్షించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు.అదేవిధంగా 99 రోజుల కార్యక్రమం అమలు తీరును పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలను వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రజల వినతులను ఆలస్యం చేయకుండా పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

- **గూడూరు సందీప్, తనుగుల అంబేద్కర్**



**నర్సంపేట మార్చి 17 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ తరుపున ఇన్చార్జ్ రామకృష్ణకి వినతి పత్రము అందజేశారు .రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.అలాగే వృద్ధాప్య, వితంతు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము.పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము.గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.అలాగే నివాస, ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి.అందువల్ల పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నర్సంపేట పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,పొదిళ్ల రామచందర్, కట్కూరి దామోదర్, నూనె రంజిత్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, మాజీ ఎంపీటీసీ రాజు, మల్యాల వంశీకృష్ణ, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, డీజేఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, గోస్కులాసందీప్,బానోతు రాజేందర్, సామల ప్రవీణ్ కుమార్, చిలువేరు అన్వేష్, కొలిపాక అశోక్,పురాని రమేష్,దేవేందర్, ముత్యాల శ్రీనివాస్, తప్పేట్ల సతీష్, బూరుగుసాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో 50 మంది కూలీలు తప్పనిసరి.. లేనిపక్షంలో చర్యలు..!

- **ఉపాధి హామీ పనులపై కఠిన ఆదేశాలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో శంకర్ నాయక్ హెచ్చరిక**



**పర్వతగిరి మార్చి 17 (ప్రజాజ్యోతి )**మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 50 మంది కూలీలు పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం. శంకర్ నాయక్ స్పష్టం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్, డిఆర్ డిఓ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో కనీసం 50 మంది కూలీల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**50 మందికి తక్కువైతే చర్యలు తప్పవు..** 50 మంది కంటే తక్కువ లేబర్ రిపోర్ట్ నమోదైన గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. హాజరు నమోదులో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు.

**కూలీలకు రూ. 307 వేతనం..** ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు రూ.307 వేతనం అందేలా సరైన కొలతలతో పనులు ఇవ్వాలని సూచించారు. పనుల నాణ్యతతో పాటు కూలీలకు పూర్తి ప్రయోజనం అందేలా చూడాలని చెప్పారు.

**ఎండల నేపథ్యంలో ప్రత్యేక సూచనలు..** ఎండలు అధికంగా ఉండటంతో కూలీలు ఉదయం 7 గంటలకల్లా పని ప్రదేశానికి చేరుకునేలా చూడాలని, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమయపాలన పాటించాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న నర్సరీల నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని, ఉదయం–సాయంత్రం నీళ్లు పట్టాలని, అన్ని బ్యాగుల్లో విత్తనాలు లేదా నారు నాటాలని ఆదేశించారు. 9×11 బ్యాగులను రెండు రోజుల్లో పూర్తిగా నింపాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల్లో పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుశీల్ కుమార్, సిసి రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- **బడ్జెట్లో రూ.10వేల కోట్లు కేటాయించాలి**

**నర్సంపేట మార్చి 17 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్, పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ ల ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలను బడ్జెట్లో ప్రవేశపెట్టి తక్షణమే విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులతో కలిసి ఆర్డీఓ ఉమారాణి కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ కోసం కనీసం రూ. 10వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవించారు. బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన హామీలు అమలు కాలేదని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల చదువులు కొనసాగించలేని పరిస్థితి నెలకొనడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కేటాయించకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి అసెంబ్లీని ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొనగాని రవీందర్, మోర్తాల రాంరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుంటుక రాజ్కుమార్, కందికొండ సురేష్, తడిగొప్పుల ప్రవీణ్, బోళ్ల రవీందర్, కొప్పుల శేషు, ఆకుల కిషోర్, రమేష్,, శ్రీనివాస్, శేఖర్ బిక్షపతి, రవికుమార్ లతోపాటు విద్యార్థులుపాల్గొన్నారు.



# పోషకాహార లోపం లేని ములుగు జిల్లాను నిర్మించడమే మన లక్ష్యం

- బాల్య వివాహం ఓ అనాగరిక చర్య,
- బాధ్యులపై చట్టపర మైన చర్యలు తప్పవు.
- సి డి పి ఓ ప్రేమలత.



ఏటూరునాగారం మార్చి 17 ప్రజా జ్యోతి

మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో మంగళవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా మహిళాభి వృద్ధి & శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఐ సి డి ఎస్ ఏటూరునాగారం ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల నూతన సర్పంచ్ లకు, సూపర్వైజర్లకు, అంగన్వాడీ టీచర్లకు ఈ సందర్భంగా పౌష్టికాహార మిషన్ – పోషణ్ 2.0 కార్యక్రమం మరియు బాల్య వివాహం బతుకు ఆగం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మహిళాభి వృద్ధి & శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు మరియు సేవలపై అవగాహనకోసం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచే యడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమలత సిడిపిఓ మాట్లాడుతూ పోష కాహారంతో ఆరోగ్యకరమైన చిన్నా రులు మాత్రమే కాకుండా, ఆరోగ్యవం తమైన సమాజం తయారవుతుందని అది మన దేశ అభివృద్ధి సూచికగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్య వంత మైన రేపటి సమాజాన్ని తయారుచేసే గురుతర బాధ్యత అంగన్వాడీ టీచర్ల మీద ఉందని, కావున వారంతా అంకిత భావంతో విధులు నిర్వర్తించా లని సూచించారు. అనంతరం గ్రామ స్థాయిలో అంగన్వాడీల పనితీరును మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్వాడీ స్థాయి లో ఏ ఎల్ ఏమ్ ఎస్ కమిటీలను ఏర్పాటుచేయడం జరుగు తుందని, గ్రామ సర్పంచ్ ఛైర్పర్సన్ గా ఉన్న ఈ కమిటీ మిగతా సభ్యుల సహ కారంతో గ్రామస్థాయిలో అంగన్వాడీ లలో సౌకర్యాల మెరుగు, అంగన్వా డీల పనితీరు, వారు అందించే సేవ లను సమీక్షించడం జరుగుతుందని తెలిపారు అన్నారు. గ్రామ స్థాయిలో ఈ కమిటీ ఆధ్వర్యంలో "అమ్మ మాట అంగన్వాడీ బాట" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అలాగే గ్రామ స్థాయిలో లోప పోష ణతో బాధపడుతున్న బాలలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు ఆయా పిల్లలు సాధారణ స్థాయికి వచ్చేలా అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ఎలా వినియోగించు కోవాలి అనే విషయాలను అవగాహన కల్పించాల్సి ఉంటుందని తద్వారా స్త్రీ & శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి డా. దానసరి అనసూయ @ సీతక్క నిర్దేశించినట్లు, మా జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి ఎస్ పర్యవేక్షణ లో పోషకా హార లోపం లేని ములుగు జిల్లాను సాధించడం సాధ్యం అవుతుందని అన్నారు. దీనికి గ్రామ స్థాయిలో సర్పంచ్ లు మరియు ఇతర ప్రజా ప్రతి నిధులు, అలాగే అధికార యంత్రాంగం సమన్వయం తో పనిచే యాల్సిన అవసరం ఉంటుందని తెలిపి తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతి ష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహి ళాభివృద్ధి & శిశు సంక్షేమశాఖ తర పున నిర్వహించబోవు వివిధ కార్యక్ర మాలను గూర్చి వివరించారు.ఆ తద నంతరం జిల్లా బాలల పరిరక్షణ విభా గము ప్రొటెక్షన్ ఆఫీసర్ . హరికృష్ణ మాట్లాడుతూ గౌరవ స్త్రీ & శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దానసరి అనసూయ @ సీతక్క గారు మన తెలంగాణా రాష్ట్రం లో బాల్య వివాహాలను నిర్మూలించాలని సకల్పించారని, దీనికోసం బాల్య వివాహం – బతుకు ఆగం అనే పేరు రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్ర మాలను ఏర్పాటుచేయాలని ఆదేశిం చారని అందులో భాగంగానే బాల్య వివాహాలపై ఈ బాల్య వివాహం – బ్రతుకు ఆగం అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరి గిందని అన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఒక్క బాల్య వివాహాలే కాకుండా పిల్లలకు సంబంధించి ఎన్నో సమస్యలుంటాయని, ఆ సమస్యలన్నిం టికి గ్రామ స్థాయిలోనే చట్టపరమైన పరిష్కారం లభించేలా గ్రామ స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీని పని చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమి టీకి ఛైర్పర్సన్ గా గ్రామ సర్పంచ్ వ్యవ హరిస్తారని, కన్వీనర్ గా స్థానిక అంగ న్వాడీ టీచర్ ఉంటారని, అలాగే గ్రామం లోని వివిధ ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ కమిటీలు గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు జరుగకుండా అడ్డుకుంటా యని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూల నకు కృషి చేస్తాయని, బాలల పై ఏ విధ మైన వేధింపులు జరుగకుండా గ్రామంలో అవగాహన కల్పిస్తాయని తెలపడం జరిగింది. గ్రామ స్థాయిలో బాల్యవివాహాల నిరోధం లో ముఖ్య పాత్ర వి సి పి సి లదేనని, కావున సర్పంచ్ లు తమ తమ గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనకోసం పాటుపడి మన ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా రూపుది ద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. సిబ్బంది మాట్లాడుతూ ఆప త్కాలంలో ఉన్న చిన్నారుల రక్షణ కి 1098/112 టోల్ ఫ్రీ కి ఎలా కాల్ చేయాలి అనే విషయాన్ని డెమో ద్వారా వివరించారు. అనంతరం సఖి సిబ్బంది సఖి ఆధ్వర్యంలో అందించే 5 రకాల సేవలను గూర్చి వివరించారు. ఆ తదుపరి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది వివిధ కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ మహిళా సాధికారత పథకాలను గూర్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లకు అంగన్వాడీ టీచర్లకు వివరించడం జరిగింది. చివరగా ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధి కారా కేంద్రం ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వివిధ బాలల హక్కులు & మహిళా హక్కులు అలాగే చైల్డ్ లైన్, సఖి ఇతర టోల్ ఫ్రీ నెంబర్ల కి సంబంధించిన అవగాహన పోస్టర్లను సిడి పి ఓ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ప్రాజెక్ట్ పరిధిలోని 3 మండ లాలలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, వివిధ సెక్టార్ల పరిధి లోని సూపర్వై జర్లు, సఖి క్షేత్ర స్థాయి సిబ్బంది, అంగ న్వాడీ టీచర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ అవగాహన సదస్సులో పాల్గొన్న చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్



**నర్సంపేట మార్చి 17 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పట్టణంలో మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ టీమ్ అవినాష్, ఓ ఎం టీమ్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్ సైట్ మాకు డ్రిల్ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామా నంద్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఆఫ్–సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి నందుకు మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ మరియు ఫైర్ సేఫ్టీ ఇంజనీ రింగ్ అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా..పరిశ్రమల్లో,కర్మా గారం లోపల లేదా గృహ నివాసంలో గ్యాస్ లీకేజీ లాంటి ప్రమాదం లేదా భారీ అగ్నిమాపక ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొని ఎలా సుర క్షితంగా బయటపడాల్లో ఒక అవగాహన అనేది వస్తుందని ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఎంతో ఉపయోగపడతా యని అని అన్నారు.అదేవిధంగా పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య బృందాలు, మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి తోడ్పడు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, టౌన్ ఎస్సై గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, మాదాసి రవి, పొన్నాల మనీషా–ప్రకాష్, ములుకల వినోద–సాంబయ్య, కొంపల్లి వీణ–విజేందర్ రెడ్డి, వేల్పుల శ్రీలత, ఇస్లావత్ రామ–గోపి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గుండా బ్రహ్మయ్య జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఎస్సై వంశీకృష్ణ



**సంగెం,మార్చి17(ప్రజాజ్యోతి ):** మండలంలోని గవిచర్ల గ్రామంలోని గుండా బ్రహ్మయ్య జాతరను ప్రశాంతంగా నిర్వహించుకొవాలని స్థానిక ఎస్సై వంశీ కృష్ణప్రజాప్రతినిధులకు సూచించారు.సోమవారం రోజున గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ భాషిపాక సదయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ..గుండా బ్రహ్మయ్య జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని అన్నారు.జాతర విజయవం తానికి రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు సహకరించాలని అన్నారు.ప్రభ బండ్లతో వచ్చేవారు సంయామానం పాటించి గొడవలు జరగ కుండా చూసుకోవాలన్నారు.జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎక్కడ ఎలాంటి గొడవలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతర ముగిసే వరకు గ్రామంలో మద్యం,మాంసం విక్రయా లను నిషేధించాలని అన్నారు.అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్,వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్,గుండా బ్రహ్మయ్య దేవాలయ కమిటీ చైర్మన్ కొంతం యాదగిరి,మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ధోనికల రమ శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి పీ హెచ్ సిలో ప్రత్యేక వైద్య శిబిరం

- సేవల మధ్య లోపాలపై అదనపు కలెక్టర్ ఆగ్రహం



**పర్వతగిరి, మార్చి 17 (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు నిపుణుల వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబి రంలో పిల్లల, స్త్రీల, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి, దంత విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని మొత్తం 206 మంది రోగులకు వైద్య సేవలు అందిం చారు. అదనంగా 188 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, మరింత నిర్ధారణ కోసం 86 రక్త నమూనాలను టీ–హబ్ కు పంపించారు. ఇదే సమయంలో వరం గల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులను నిపుణుల వద్దకు పంపే ముందు వారి వివరాలను మెడికల్ ఆఫీసర్లు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని వ్యాక్సినేషన్ గది సహా పలు విభాగాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేకపోవడాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆసుపత్రిలో అక్రమంగా వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్‌ను గుర్తించిన ఆమె, దానిని వెంటనే తొలగించి బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏడీఈ అధికారికి సూచించారు. హాస్పిటల్ ప్రాంగణంలో అనధికారికంగా వాహనాలు పార్క్ చేస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబా టులో ఉండాలని స్పష్టం చేసిన అదనపు కలెక్టర్, 



సేవలతో పాటు ప్రాథమిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు. మొత్తం చూస్తే, ఒకవైపు వందలాది మందికి నిపుణుల వైద్య సేవలు అందినప్పటికీ, మరోవైపు ఆసుపత్రిలోని ప్రాథమిక లోపాలు బయటప డటం గమనార్హంగా మారింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి, పిహెచ్సి డాక్టర్ ఉదయ్ రాజు, డాక్టర్ మౌనిక, సంబంధిత అధికారులు, ఏఎ న్ఎంలు, ఆశ వర్కర్లు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.